# ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాలు

## వ్యవసాయ రంగం

114. భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక లాంటిది?

జ. వ్యవసాయరంగం

115. భారతదేశంలో ఎన్ని లక్షల హెక్టార్లలో పంటలు పండిస్తున్నారు?

జ. 1,928 లక్షల

116. 1961లో వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నవారి శాతం?

జ. 72.2 శాతం

117. 2001-2002 నాటికి వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నవారి శాతం?

జ. 53.4 శాతం

118. 1990-91 నాటికి స్థూల దేశీయోత్పత్తిలో వ్యవసాయరంగం వాటా?

జ. 34.0 శాతం

119. 2000-2001 నాటికి స్థూల దేశీయోత్పత్తిలో వ్యవసాయరంగం వాటా?

జ. 26.2 శాతం

120. 2009-10 మొదటి ఆరునెలల కాలానికి స్థూల దేశీయోత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా?

జ. 14.5 శాతం

121. మన దేశంలోని పరిశ్రమలకు కావాల్సిన ముడి పదార్థాలను సరఫరా చేయడానికి ఏ రంగం ప్రధాన ఆధారంగా ఉంది?

జ. వ్యవసాయ రంగం

122. పరిశ్రమల అభివృద్ధి కొంతమేరకు వ్యవసాయ రంగంలోని వేటి మీద ఆధారపడి ఉంటుంది?

జ. ఆదాయాల పెరుగుదల

123. మనదేశంలో ఎంతశాతం జనాభా గ్రామాల్లో నివసిస్తున్నారు?

జ. 72.2 శాతం

124. మనదేశంలో 2007లో ఓ రోజుకు తలసరి ఆహార లభ్యత ఎన్ని గ్రాములుగా ఉండేది?

జ. 442.8 గ్రాములు

125. ఆకలి సూచికల ప్రకారం 88 ఆకలి పీడిత దేశాల జాబితాలో మనదేశం ఎన్నో స్థానంలో ఉంది?

జ. 66

126. ప్రపంచంలోని పండ్లు, కూరగాయాల మొత్తం ఉత్పత్తిలో మనదేశంలోనే ఉత్పత్తి అయ్యే శాతం?

జ. 10 నుంచి 13 శాతం

127. ప్రపంచంలోని మొత్తం మామిడిపండ్ల ఉత్పత్తిలో మనదేశంలో పండే శాతం?

జ. 50 శాతం

128. 2007-08లో వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేయడం ద్వారా వచ్చిన ఆదాయం?

జ. 76.006 కోట్ల రూపాయలు

129. ప్రపంచంలో పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న వారిలో మనదేశంలో ఉన్నవారి శాతం?

జ. 27.0 శాతం

130. వ్యవసాయ రంగం అభివృద్ధి చెందితే పల్లెల నుంచి పట్టణాలకు వలస వెళ్లేవారి సంఖ్య?

జ. తగ్గుతుంది.

131. ఔషద మొక్కలకు, మూలికలకు ప్రసిద్ధి చెందిన దేశం?

జ. భారతదేశం

132. అల్ప ఉత్పాదకత, ప్రచ్ఛన్న నిరుద్యోగిత, చిన్న కమతాల పరిమాణం, పనిముట్లు వినియోగం, అధికంగా రసాయనిక ఎరువులు వాడటం భారతదేశంలో ఏ రంగంలో కనిపిస్తాయి?

జ. వ్యవసాయం రంగం

133. భారతదేశం ప్రధానంగా ఏ దేశం?

జ. వ్యవసాయ దేశం

134. ఇతర దేశాల్లోని వ్యయసాయ ఉత్పత్తితో పోలిస్తే మనదేశంలో వ్యవసాయ ఉత్పత్తి, ఉత్పాదకత?

జ. చాలా తక్కువగా ఉంది

135. భారతదేశంలో పంటల ఉత్పాదకత తక్కువగా ఉండటానికి కారణాలు?

జ. నాలుగు

136. పంటల విషయంలో సంతృప్తికరంగా లేనిది?

జ. మద్దతు ధరల విధానం

137. వ్యవస్థాపరంగా ఉన్న కారణాలు కూడా ఏది తక్కువగా ఉండడానికి కారణమవుతున్నాయి?

జ. పంటల ఉత్పాదకత

138. జనవరి 2008 నాటి ఆర్థికపరమైన సమ్మేళనం నివేదిక ప్రకారం ఎంత శాతం మంది రైతులకు వ్యవస్థాపరమైన పరపతి సౌకర్యాలు అందుబాటులో లేవు?

జ. 73.0 శాతం

139. దేశంలో ఇప్పటికి ఎంత శాతం నికర సాగుభూమి రుతువులు, వర్షపాతం మీద ఆధారపడి ఉంది?

జ. 58 శాతం

140. జమిందారీ పద్ధతి ప్రవేశపెట్టింది?

జ. లార్డ్ కారన్ వాలిస్(1793)

141. మహల్వారీ పద్ధతి ప్రవేశపెట్టింది?

జ. విలియం బెంటింగ్

142. రైతువారీ పద్ధతి ప్రవేశపెట్టినవారు?

జ. మండ్రో

143. భౌతిక, సామాజిక అవస్థాపనా సౌకర్యాలను మెరుగుపరిచి వ్యవసాయ రంగ సామర్థ్యం పెంచడానికి ఉద్దేశించిన పథకం?

జ. భారత్ నిర్మాణ్

144. సేంద్రియ వ్యవసాయం వేటిని పెంచుతుంది?

జ. పంటల నాణ్యత, ఉత్పత్తి

145. రైతులు పంటల సాగులో దేనిని పాటిస్తే పంటల ఉత్పత్తి సగటు దిగుబడి పెరుగుతుంది?

జ. జీవ వైవిధ్యం

146. ఓ ప్రాంతంలో ఎలాంటి పంటలయితే బాగా పండుతాయో వాటిని రైతులకు సూచించి ప్రణాళికా బద్ధంగా పంటల సాగు పెంచగలిగితే ఏది పెరుగుతుంది?

జ. ఉత్పాదకత

147. భూమి కమతాలను సక్రమంగా వినియోగించుకోవడం వేటి లక్ష్యం?

జ. భూ సంస్కరణలు

148. భూమిలేని గ్రామీణ పేదలకు భూమిని పంపిణీ చేయడం దేని ప్రధాన ఉద్దేశం?

జ. భూ సంస్కరణలు

SAKSHI

149. భూసంస్కరణలను వేగంగా అమలు పరచాలనే ఉద్దేశంతో ఏ సంవత్సరంలో ఓ నూతన గరిష్ట పరిమితి విధానాన్ని రూపొందించారు?

జ. 1972

150. విడివిడిగా, చిన్నవిగా ఉండే కమతాలను సమీకరించి, ఒకటిగా చేయడమే?

జ. కమతాల సమీకరణ

151. 2001 నాటికి ఎన్ని లక్షల ఎకరాల్లో మాత్రమే కమతాల సమీకరణ సాధ్యపడింది?

జ. 1,633 లక్షలు

152. 1980 నుంచి 2001 సంవత్సరాల మధ్య కాలంలో ఎన్ని లక్షల ఎకరాలను ప్రభుత్వం గ్రామీణ పేదలకు పంచగలిగింది?

జ. 18.29 లక్షల

153. 2001 సెప్టెంబర్ నాటికి గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఇచ్చిన వివరాల ప్రకారం ఎన్ని లక్షల ఎకరాలు మిగులు భూములుగా ప్రకటించారు?

జ. 73.67 లక్షల

154. జమీందారీ, మహల్వారీ పద్ధతులను ఏ సంవత్సరంలో రద్దు చేశారు?

జ. 1948

155. వ్యవసాయ రంగంలో నిర్మితపరంగా ఉన్న లోటుపాట్లను రూపుమాపేవి?

జ. భూసంస్కరణలు

156. భూమి యాజమాన్యంలో ఉండే అసమానతలను తగ్గించి, ప్రజలకు, భూమికి మధ్య ఉన్న సంబంధాలను సరిచేయడానికి ఉద్దేశించిన కార్యక్రమాన్ని ఏమంటారు?

జ. భూ సంస్కరణలు

157. హరిత విప్లవం అనే పదాన్ని మొదటిసారిగా ఎవరు ఉపయోగించారు?

జ. విలియమ్ యస్.గాండ్

158. వ్యవసాయ రంగంలో నూతన ఉత్పత్తి పద్ధతులను ప్రవేశపెట్టి, వ్యవసాయ ఉత్పత్తిలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకురావడాన్ని ఏమంటారు?

జ. హరిత విప్లవం

159. హరిత విప్లవం ఫలితంగా 2008-2009 నాటికి వరిధాన్య ఉత్పత్తి ఎన్ని మిలియన్ టన్నులు ఉంది?
జ. 99.37 మిలియన్

160. 2008-09 నాటికి ఆహారధాన్యాల ఉత్పత్తి ఎన్ని మిలియన్ టన్నులు?
జ. 229.9

161. మార్కెట్ ధరల వద్ద రైతులు తమ ఉత్పత్తులను విక్రయించే ప్రక్రియను ఏమంటారు?
జ. వ్యవసాయ మార్కెటింగ్

162. అధిక దిగుబడి విత్తనాల వినియోగం, సస్య రక్షణలో ఎరువులు, పురుగుల మందుల ఉపయోగం, మెరుగైన జలవనరుల నిర్వహణ దేనిలోని అంశాలు?
జ. హరిత విప్లవం

163. సహకార గ్రామీణ బ్యాంకుల ముఖ్య ఆశయం?
జ. రైతుల ఆర్థిక అవసరాలు తీర్చడం

164. సహకార గ్రామీణ బ్యాంకు కాలపరిమితి ఆధారంగా రైతులకు అందే రుణాలు?
జ. మూడు రకాలు

165. రైతులకు ఆర్థిక అవసరాల నిమిత్తం స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక రుణాలు మంజూరు చేసేవి?
జ. సహకార గ్రామీణ బ్యాంకులు

166. వడ్డీ వ్యాపారస్తుల నుంచి ఎవరిని కాపాడటానికి గ్రామీణ బ్యాంకులు నెలకొల్పారు?
జ. రైతులను

167. జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు(NABARD)ను ఎప్పుడు స్థాపించారు?
జ. 1982 జూలై

168. సహకార బ్యాంకులకు, వాణిజ్య బ్యాంకులకు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులకు స్వయం సహాయక బృందాలకు గ్రాంట్ల రూపంలో ఆర్థిక సహాయాన్ని అందించేది?
జ. NABARD

169. గ్రామీణ అవస్థాపనా అభివృద్ధి నిధి(RIDE), రైతుల పరపతి కార్డుల పథకం(KCC) నీటి ఉత్పత్తి స్థానాల అభివృద్ధి పథకం(WDF), రైతు క్లబ్బులు(FW) లాంటి ఎన్నో నూతన పథకాలను రూపొందించింది?
జ. NABARD

170. రైతుల పరపతి కార్డుల పథకం(KCCS) ఎప్పుడు ప్రారంభించారు?

జ. 1998 ఆగస్టు

171. చిన్న మొత్తాల్లో రుణాలుగా గ్రామాల్లోని, పట్టణాల్లోని పేదలకు, స్వయం ఉపాధి లబ్ధిదారులకు, విత్త సహాయాన్ని అందించడం దేని లక్ష్యం?

జ. సూక్ష్మ విత్తం

172. స్వర్ణ జయంతి గ్రామీణ స్వయం ఉపాధి ప్రణాళిక (SGSY) ఎప్పుడు ప్రారంభించారు?

జ. 1999, ఏప్రిల్ 1

173. రైతుల పరపతి కార్డుల పథకం కింద 2009 ఫిబ్రవరి వరకు మొత్తం ఎన్ని లక్షల రైతులకు పరపతి కార్డులను ఇచ్చారు?

జ. 808.0 లక్షలు

174. స్వర్ణజయంతి గ్రామీణ స్వయం ఉపాధి ప్రణాళికను ఏ బడ్జెట్‌లో నేషనల్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్‌గా మార్పుచేసి అమలుపరుస్తున్నారు?

జ. 2009 – 10 బడ్జెట్

175. 2009 మార్చి చివరినాటికి మొత్తం ఎన్ని లక్షల స్వయం సహాయక బృందాలు బ్యాంకులతో సంబంధాలు ఏర్పాటు చేసుకొని పేదలకు సహాయం చేస్తున్నాయి?

జ. 16.11 లక్షలు

## పారిశ్రామిక రంగం

176. ఓ దేశంలో లభ్యమయ్యే ముడిసరుకులను ఉత్పత్తి ప్రక్రియలో ఉపయోగించి, ఉత్పాదక వస్తువులుగా, వినియోగ వస్తువులుగా తయారుచేయడమే?

జ. పారిశ్రామికీకరణ

177. ఏ దేశాల్లో పారిశ్రామికీకరణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తారు?

జ. అభివృద్ధి చెందుతున్న

178. ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగంపై ఆధారపడే ప్రజలు 80 శాతం నుంచి 15శాతానికి తగ్గితే ఆర్థిక అభివృద్ధి సాధించినట్లు అని అభిప్రాయపడిన శాస్త్రవేత్త?

జ. హాన్స్ సింగర్

179. 2001–2002లో స్థూల జాతీయోత్పత్తిలో పరిశ్రమల వాటా శాతం?

జ. 24.4 శాతం

180. 1950 – 51లో పారిశ్రామికరంగంలో పనిచేసే శ్రామిక జనాభా 10.7 శాతం ఉండగా 2008–09 నాటికి ఎంత శాతం పెరిగింది?

జ. 17.56 శాతం

181. భారతదేశంలో ఏ విధానం ద్వారా మన్నిక కలిగిన వినియోగ వస్తువుల ఉత్పత్తి పెరిగింది?

జ. సరళీకృత ఆర్థిక విధానం

182. ఏ పారిశ్రామిక విధాన తీర్మానం ద్వారా ప్రభుత్వ రంగం ప్రాధాన్యత కుదించారు?

జ. 1991 పారిశ్రామిక విధాన తీర్మానం

183. పారిశ్రామికీకరణ వల్ల అంతర్జాతీయంగా ఎగుమతులు పెంచుకొని ఏ రంగాన్ని అభివృద్ధి పరచుకోవచ్చు?

జ. విదేశీ వ్యాపార రంగం

184. పారిశ్రామికీకరణ సంప్రదాయ ఆర్థిక వ్యవస్థను ఏ ఆర్థిక వ్యవస్థగా మారుస్తుంది?

జ. ఆధునిక ఆర్థిక వ్యవస్థ

185. చిన్న తరహా పరపతి కంటే అధిక మూలధనం పెట్టుబడి కలిగిన వాటిని ఏ పరిశ్రమలు అంటారు?

జ. పెద్ద తరహా పరిశ్రమలు

186. 35 లక్షలకు మించని మూలధనం పెట్టుబడిగా ఉన్న పరిశ్రమలను ఏమంటారు?

జ. చిన్న తరహా పరిశ్రమలు

187. అయిదు లక్షల రూపాయలు మించి, పెట్టుబడి మూలధనం లేని పరిశ్రమలు?

జ. అల్పతరహా పరిశ్రమలు

188. పెద్ద, చిన్న తరహా పరిశ్రమ ఉత్పత్తి, కార్యకలాపాలు ఏరంగంలో ప్రధాన అంశాలు?

జ. ద్వితీయ రంగం

189. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చే సరికి రాష్ట్రంలో ఉన్న భారీ, మధ్య తరహా పరిశ్రమలు?

జ. 32

190. ఏ ప్రణాళిక కాలంలో BHEL, HAL, HMT, ECIL, IDPL వంటి పరిశ్రమలు మన రాష్ట్రంలో ఏర్పడ్డాయి?

జ. మూడో ప్రణాళిక

191. 4వ ప్రణాళిక కాలం చివరి నాటికి ఎన్ని భారీ, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పడ్డాయి?

జ. 185

SAKSHI

192. ఏడో ప్రణాళికలో భాగంగా 44,000 గ్రామీణ చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటు చేయడం ద్వారా ఎంత మందికి ఉపాధి లభించింది?

జ. 5.5లక్షలు

193. ఏ ప్రణాళిక కాలంలో రాష్ట్రంలో పారిశ్రామిక రంగంలో ఆశాజనకమైన అభివృద్ధి సాధించారు?

జ. 10 వ

194. 11వ ప్రణాళికలో పరిశ్రమల రంగం సాలుసరి సగటు ఎంత శాతం వృద్ధి రేటు సాధించాలని అంచనా వేశారు?

జ. 10 శాతం

195. స్వాతంత్ర్యానంతరం భారతప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికి మొదటి మెట్టుగా ఏ సంవత్సరంలో తొలి పారిశ్రామిక విధాన తీర్మానాన్ని ప్రకటించింది?

జ. ఏప్రిల్ 6, 1948

196. ఏ తీర్మానం భారతదేశంలో మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు పునాది వేసింది?

జ. 1948 పారిశ్రామిక విధాన తీర్మానం

197. జీవన ప్రమాణస్థాయిని పెంచడం, ఆదాయ సంపదల వ్యత్యాసాలను తొలగించడం, సమాన అవకాశాలు లాంటివి ఏ తీర్మానం లక్ష్యాలు?

జ. 1948 పారిశ్రామిక విధాన తీర్మానం

198. 1948 పారిశ్రామిక విధాన తీర్మానం పారిశ్రామికాభివృద్ధిలో ఏ పరిశ్రమల ప్రాధాన్యతను గుర్తించింది?

జ. చిన్నతరహా, కుటీర పరిశ్రమలు

199. భారతదేశంలో సామ్యవాద తరహా సమాజాన్ని స్థాపించడానికి, ప్రభుత్వ రంగం విస్తరణకు ప్రాధాన్యత ఇచ్చిన తీర్మానం?

జ. 1956

200. 1956 పారిశ్రామిక విధాన తీర్మానం పారిశ్రామికాభివృద్ధిలో ఏ పరిశ్రమల ప్రాధాన్యత గుర్తించింది?

జ. మౌలిక, భారీ పరిశ్రమలు

201. ప్రభుత్వ- ప్రైవేటు రంగాల పరస్పర సహకారం, సామ్యవాదరీతి సమాజ స్థాపన, ప్రాంతీయ అసమానతలను తగ్గించడం, కుటీర, చిన్న తరహా పరిశ్రమలకు ప్రోత్సాహం లాంటివి ఏ పారిశ్రామిక తీర్మానం లక్ష్యాలు?

జ. 1956 పారిశ్రామిక విధాన తీర్మానం

SAKSHI

202. 1956 పారిశ్రామిక విధాన తీర్మానం పరిశ్రమలను ఎన్ని జాబితాల కింద వర్గీకరించింది?
జ. మూడు

203. 1956 పారిశ్రామిక విధాన తీర్మానం ప్రకారం 'జాబితా-ఎ'లో ఎన్ని పరిశ్రమలున్నాయి?
జ. 17 పరిశ్రమలు

204. ఆయుధాలు, అణుశక్తి, ఇనుము-ఉక్కు, భారీ విద్యుత్ పరికరాలు, రైలు, విమాన, నౌకా నిర్మాణాలు, రవాణా, టెలిఫోన్, గనులు ఏ జాబితాలోని పరిశ్రమలు?
జ. జాబితా ఎ

205. 1991, జూలై 24న భారత ప్రభుత్వ పార్లమెంట్‌లో ఓ సంచలనాత్మక పారిశ్రామిక విధానాన్ని ప్రకటించింది. దీన్నే ఏ విధానంగా పేర్కొన్నారు?
జ. నూతన పారిశ్రామిక తీర్మాన విధానం

206. నూతన పారిశ్రామిక తీర్మాన విధానంను తయారుచేసిన వారు?
జ. డా. మన్మోహన్ సింగ్

207. దేశంలో పారిశ్రామిక సుస్థిరత సాధించి, జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ స్థాయిలో పోటీని ఎదుర్కొనే స్థాయికి భారత ఆర్థిక వ్యవస్థను సన్నద్ధం చేసే ఉద్దేశంతో ఏ తీర్మానాన్ని ప్రకటించారు?
జ. నూతన పారిశ్రామిక తీర్మాన విధానం

208. 'సరళీకృత ఆర్థిక విధానాలు' అని 'రావు-మన్మోహన్ నమూనా' లేదా 'ఎల్‌పిజి' నమూనా అని ఏ తీర్మానాన్ని అంటారు?
జ. 1991 పారిశ్రామిక తీర్మానం

209. పారిశ్రామిక రంగానికి చట్టపరమైన, పాలనాపరమైన నియంత్రణల నుంచి విముక్తి కలిగించడం, ప్రైవేటు రంగం ద్వారా ఎక్కువ ఉపాధి అవకాశాలు కల్పించడం, ఆర్థిక అసమానతలను తొలగించడం, పరిశ్రమల ఉత్పాదక సామర్థ్యాన్ని పెంచడం వంటివి ఏ తీర్మానం లక్ష్యాలు?
జ. 1991 పారిశ్రామిక తీర్మానం

## సేవా రంగం – ప్రాధాన్యత

210. అభివృద్ధి చెందిన దేశాల్లో ఏ రంగాల ప్రాముఖ్యత ఎక్కువగా ఉంటుంది?
జ. పారిశ్రామిక రంగం, సేవారంగం

211. వ్యాపారం,రవాణా, కమ్యూనికేషన్‌లు, బ్యాంకింగ్, బీమా, విద్య, ఆరోగ్యం ఏ రంగంలోనిఅంశాలు?
జ. సేవారంగం

212. సేవారంగం?

జ. తృతీయ రంగం

213. 2001 లెక్కల ప్రకారం సేవారంగంలో పనిచేసేవారి సంఖ్య?

జ. 189.60 లక్షల మంది

214. 2008 లెక్కల ప్రకారం సేవారంగంలో పనిచేసే వారి సంఖ్య?

జ. 182.65 లక్షల మంది

215. NSSO 63వ సర్క్యులర్ ప్రకారం పట్టణ ప్రాంతాల్లో కంటే గ్రామీణ ప్రాంతాల్లో ఏ రంగంలో పనిచేసే వారి సంఖ్య ఎక్కువగా ఉందని తెలుస్తోంది?

జ. సేవారంగం

216. 2006-2007 లెక్కల ప్రకారం తృతీయ రంగంలో గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే వారి సంఖ్య?

జ. 18,130 (54.1 శాతం)

217. 2006 - 2007లో తృతీయరంగంలో పట్టణ ప్రాంతాల్లో పనిచేసే వారి సంఖ్య?

జ. 15,383 (45.9 శాతం)

218. 2007-2008 నాటికి స్థూల జాతీయోత్పత్తిలో సేవారంగం వాటా?

జ. 56.0 శాతం

219. 2005-06 నాటికి స్థూల జాతీయోత్పత్తిలో సేవారంగం వాటా?

జ. 49.07 శాతం

220. 2004-05లో ఎన్ని బిలియన్ డాలర్ల విలువ చేసే సేవలను ఎగుమతి చేశారు?

జ. 46.0 బిలియన్

221. 2007-08లో ఎన్ని బిలియన్ డాలర్ల విలువచేసే సేవలను ఎగుమతి చేశారు?

జ. 90.1 బిలియన్